క్లుప్తంగా

నాణ్యమైన విద్యా బోధన చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీ రమణయ్య

హనుమంతునిపాడు: నూతన విద్యా విధానంలో భాగంగా విద్యార్థులకు ఆంగ్ల మీడియంలో నాణ్యమైన విద్యా బోధన చేయాలని ఎంఈఓలు ఎస్.రమణయ్య, జి.పెద్దిరాజు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి మండలాల ఉపాధ్యాయులకు సైన్సు కాంప్లెక్సు తరగతులు నిర్వహించారు. అనంతరం ఎస్ బ్రహ్మారెడ్డి, శశిగౌడ్ సైన్సు కాంప్లెక్స్‌లో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. కాంప్లెక్స్ చైర్మన్ బొప్పరాజు సుబ్బారావు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

పంటల సాగులో మెళకువలు పాటించాలి

పామూరు: పంటల సాగులో రైతులు మెళకువలు పాటించాలని ఏఓ కంచం రాధ, శేషమ్మ, శైలజ అన్నారు. మండలంలోని వగ్గంపల్లె, కంబాలదిన్నె రైతుభరోసా కేంద్రాల పరిధిలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు వ్యవసాయాధికారి శేషమ్మ, పి.శైలజ కంది, వరి, జొన్న, మినుము, మిరప పంటల సాగులో మెళకువలు గురించి, మేలైన దిగుబడులు సాధించేందుకు ఆచరించాల్సిన పద్ధతుల గురించి వివరించారు.

రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన


ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై

హనుమంతునిపాడు: రోడ్డు ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్సై శివ నాగరాజు సీతారాంపురం, హాజీపురం కంభం కనిగిరి రహదారిలో ఆటోవాలకు, వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోవాలలు పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. ప్రతి ఒక్కరికీ లైసెన్సు తప్పనిసరిగా ఉండాలన్నారు. మితిమీరిన వేగంతో ఎన్నో అనర్థాలు ఉన్నాయన్నారు.

విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించండి

కనిగిరి రూరల్: విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సచివాలయ సిబ్బంది, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతి అర్హుడికి న్యాయం జరగాలన్నారు. ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, అధికారులు పాల్గొన్నారు.

8న పంట బీమా నగదు విడుదల

కొండపి: మండలంలోని వివిధ గ్రామాల్లో 2022 ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద నమోదు చేయించుకున్న రైతులకు ప్రభుత్వం ఈ నెల 8న నగదు విడుదల చేయనున్నట్లు వ్యవసాయాధికారి డి.వి జయకుమార్ తెలిపారు. అర్హుల జాబితాను ఆర్బీకేల వద్ద సామాజిక తనిఖీ నిమిత్తం ప్రచురించామని, రైతులు రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లి అర్హుల జాబితాను తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే ఈ నెల 4వ తేదీ నాటికి ఆర్బీకేల వద్ద గ్రీవెన్స్ నమోదు చేయించుకోవాలన్నారు.

270 మంది బాలికలకు వైద్య పరీక్షలు

కొండపి: స్థానిక బీఆర్ అంబేడ్కర్ గురుకుల కళాశాలలో 270 మంది బాలికలకు శనివారం ఒంగోలు కిమ్స్ వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మేరీ బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులకు మందులు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ అరుణకుమారి, కిమ్స్ ఎగ్జిక్యూటివ్ పి.రత్నకుమార్, గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ


రాగి జావ పరిశీలిస్తున్న ఎంఈఓ గోవర్ధన్

గుడ్లూరు: మండలంలోని తెట్టు ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాశాఖాధికారి -2 గోవర్ధన్ శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులను, రిజిష్టర్లను పరిశీలించారు. ఉదయం విద్యార్థులకు అందిస్తున్న రాగి జావను పరిశీలించి రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండటానికి ప్రభుత్వం ఉదయం రాగజావ అందిస్తుందన్నారు. పాఠశాలకు రాని విద్యార్థుల గృహాలకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి బడికి వచ్చేలా చేయాలన్నారు.

ప్రతి అర్హుడికి పథకం అందాలి

- ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్
- అర్హులకు నష్టం జరిగితే ఉపేక్షించను



కనిగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి జల్లెడ పట్టి మరీ సంక్షేమ పథకాన్ని అందచేయాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక 1,4వ సచివాలయాల్లో శనివారం పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హత కలిగిన ఏ ఒక్కడికి నష్టం జరిగిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు బాధ్యతగా వ్యవహించాలన్నారు. 11రకాల ధ్రువీకరణ పత్రాలను ఎటువంటి ఫీజు లేకుండా అందచేయాలన్నారు. నెల రోజుల పాటు జరిగే జగనన్న సురక్షా కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.28 సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్ మాణిక్యరావు, జేసీఎస్ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు రామనబోయిన ప్రశాంతి శ్రీను, తమ్మినేని సుజాత, పాతిరెడ్డి రాజా, ఏపీ ఎంసీ సభ్యుడు డాక్టర్ మురళీ కృష్ణా, సీహెచ్ సాల్మన్, ఎస్కే జిలాని, జానీ, పెద్ద రసూల, చిన గంగయ్య, రమణమ్మ, లక్ష్మీ, సుబ్బారావు, శ్రీను, తిరుతపయ్య, అచ్చాల శ్రీను, తమ్మినేని రామచంద్రారెడ్డి, పాతకొట్టు రమణారెడ్డి, కే సుబ్బారెడ్డి, మన్సూర్, ప్రత్యేక అధికారి గోపిచంద్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

బడుగులేరులో...

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాని మళ్లీ ఆదరించాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని బడుగులేరు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో జగనన్నకు ఇంటి వద్దకే ప్రజా పాలన అందిస్తు.. అధికారులను గ్రామాల్లోని సచివాలయాల్లోనే అందుబాటులో ఉంచి అన్ని రకాల ధృవీకరణ పత్రాలను, పథకాలను అర్హత కల్గి వారందరికి అందచేస్తున్నామన్నారు. పట్టణంలోని 1,4వ సచివాలయాల్లో సుమారు 750, బడుగులేరులోని రెండు పంచాయతిల్లో 337 దరఖాస్తులు వివిధ పత్రాల కోసం, పథకాల కోసం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఆర్డీఓ టి.అజయ్‌కుమార్, తహసీల్దార్ యు పుల్లారావు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ప్రత్యేకాధికారి గోపిచంద్, కార్యదర్శి అరవింద, ఎంపీటీసీ కోటమ్మ, సర్పంచ్ సరళమ్మ, మాలీ, మాజీ ఎంపీటీసీ జీవరత్నం, పొలయ్య, కత్తి, రామిరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

సీఐఎఫ్ చెక్కు పంపిణీ

మండలంలోని బడుగులేరుకు చెందిన కరుణామయుడు గ్రూపుకు రూ.50వేలు సీఐఎఫ్ చెక్కును ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆర్డీఓ టి.అజయ్‌కుమార్, ఎంపీపీ ప్రకాశం, సర్పంచ్ సరళమ్మ, ఎంపీటీసీ కోటమ్మ, తహసీల్దార్ యు పుల్లారావు, వైకేపీ సీసీ ఎస్కే జిలానీ, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: జగనన్న సురక్ష అద్భుతమైన పథకమని ఆర్డీఓ టి.అజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా ప్రారంభించిన జగనన్న సురక్ష పథకాన్ని ముప్పళ్లపాడు సచివాలయ పరిధిలో ఎంపీడీఓ జీవీ కృష్ణారావు, దాసరిపల్లిలో తహసీల్దార్ ఎస్.హరిబాబులు ప్రారంభించారు. తహసీల్దార్ ఎస్.హరిబాబు మాట్లాడుతూ దాసరిపల్లి సచివాలయ పరిధిలో 71 ధ్రువీకరణపత్రాలు, ముప్పళ్లపాడులో 41 ధ్రువీకరణ పత్రాలు అందజేశామన్నారు. మండల సచివాలయ గృహ సారథుల కన్వీనర్ ఎం.తిరుపతయ్య, యూత్ అధ్యక్షుడు దాసరిపల్లి గ్రామ సర్పంచ్ భవనం క్రిష్టారెడ్డి, సర్పంచ్‌లు అంకాలమ్మ, ఎంపీటీసీలు జి.దేవమ్మ, రుద్రపాటి శోభ, వీఆర్వోలు పాల్గొన్నారు.


ముప్పళ్లపాడులో జగనన్న సురక్షలో పాల్గొన్న ఆర్డీఓ అజయ్‌కుమార్

వెలిగండ్ల: జగనన్న సురక్షతో సమస్యలన్నీ అక్కడికక్కడే పరిష్కారమవుతాయని మండల ప్రత్యేకాధికారి అర్జున్‌నాయక్ అన్నారు. మండలంలోని గుడిపాటిపల్లి, పి.నాగులవరం గ్రామ సచివాలయాల్లో శనివారం జగనన్న సురక్ష నిర్వహించారు. గుడిపాటిపల్లిలో 148 అర్జీలు సర్టిఫికెట్ల కోసం దాఖలు కాగా అక్కడికక్కడే 143 పంపిణీ చేశారు. ఇతర సమస్యలపై 34 అర్జీలు దాఖలయ్యాయి. పి.నాగులవరంలో 218 అర్జీలు రాగా 190 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. 12 అర్జీలు ఇతర సమస్యలపై దాఖలయ్యాయి. పథకం అమలు తీరును కనిగిరి ఆర్‌డీఓ అజయ్‌కుమార్ పరిశీలించారు. అనంతరం ఆర్‌డీఓ అజయ్‌కుమార్, ఎంపీడీఓ టి.సుకుమార్‌ను సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం, వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ టి.సుకుమార్, తహసీల్దార్ చిలకల నాగార్జునరెడ్డి, సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం, సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల నాయకులు వై నాగూర్‌యాదవ్, టి.దేవసహాయం, కె.వెంకట్రామయ్య, యెలికె నారాయణ, దమ్ము చెన్నకేశవ, కటికల వెంకటరత్నం, మేడం ఆదిరెడ్డి, గంజి రవీంద్ర, కీసర రామిరెడ్డి పాల్గొన్నారు.

పామూరు: జగనన్న సురక్ష పథకం ద్వారా క్షేత్ర స్థాయిలో సులభతరంగా సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎంపీపీ గంగసాని లక్ష్మి, తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని రావిగుంటపల్లె, నుచ్చుపొద సచివాలయాల్లో సర్టిఫికెట్లను వారు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, ఈఓఆర్డీ వి.బ్రహ్మానందరెడ్డి, పార్టీ కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, కోఆప్షన్ నాయబ్‌రసూల్, ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గోళ్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ రమణమ్మ, రత్తయ్య పాల్గొన్నారు.

పీసీపల్లి: జగనన్న సురక్ష పథకంతో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఎంపీపీ అత్యాల జపన్య తెలిపారు. మండల పరిధిలోని తలకుంటపాడులలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండు గ్రామాల్లో 800 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. నాయకుడు ఓకేరెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులు, వలంటీర్లు తదితరులు ఉన్నారు.


రావిగుంటపల్లెలో సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న తహసీల్దార్ సురేష్, హుసేన్‌రెడ్డి


గుడిపాటిపల్లిలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న అధికారులు


పీసీపల్లిలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు

జగనన్న సురక్ష.. పేదలకు రక్ష

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇంచార్జి అశోక్‌బాబు



చోడవరంలో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

పొన్నలూరు: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు రక్ష అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇంచార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని పాతశింగరబొట్లపాలెం, ముప్పాళ్ల సచివాలయాల పరిధిలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అశోక్‌బాబు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి కుటుంబ శ్రేయస్సే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. శనివారం ఒక్కరోజే పాతశింగరబొట్లపాలెంలో 623, ముప్పాళ్లలో 639 అర్హత పత్రాలను లబ్ధిదారులకు అందజేసి పొన్నలూరు మండలం కనిగిరి డివిజన్ స్థాయిలో మొదటిస్థానం, జిల్లాలో నాలుగవ స్థానంలో నిలిచినందుకు అశోక్‌బాబు తహసీల్దార్, ఎంపీడీఓ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు, నాయకులను అభినందించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీఓ కల్పన, డీటీ స్రవంతి, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, వైఎస్ ఎంపీపీ కృష్ణవేణి, సర్పంచ్ రమేష్, చిర్రా ఆదిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

సింగరాయకొండ, జరుగుమల్లి (టంగుటూరు): జగనన్న సురక్ష ప్రజలకు వరం లాంటిదని వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. టంగుటూరు మండలంలో సూరారెడ్డిపాలెం, వల్లూరు, సింగరాయకొండ మండలంలో పాకల, ఊళ్లపాలెం, జరుగుమల్లి మండలంలో వావిలేటిపాడు, తుమాడు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వరికూటి మాట్లాడుతూ జగనన్న సురక్ష లో ప్రజలకు ఎటువంటి రుసుం లేకుండా 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నారన్నారు. మండల ప్రత్యేకాధికారి నారదముని, తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీఓ రత్నజ్యోతి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, సింగరాయకొండ ఎంపీపీ కట్టా శోభారాణి, మండల వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, కుందం హనుమారెడ్డి, సనగర కోటి, శేషారెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కొండపి: సచివాలయ వ్యవస్థతో పథకాలన్నీ వచ్చి చేరుతున్నాయని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మండలంలోని చోడవరం సచివాలయం వద్ద శనివారం నిర్వహించిన జగనన్న సురక్షలో అశోక్‌బాబు మాట్లాడారు. ఇంకా ఎక్కడైనా ఒక్క లబ్ధిదారుడు కూడా ఇబ్బంది పడకుండా ఏ కారణం వలనైనా మిగిలిపోకుండా లబ్ధిదారునికి అవసరమైన సేవలు అందించటానికి సీఎం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మండలంలోని నెన్నూరుపాడులో తహసీల్దార్ టి.సింగారావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. చోడవరంలో ఎంపీడీఓ ఎంవీ రమణమూర్తి, మండల జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, జి.వెంకటేశ్వర్లు, వెంకటనర్సు పాల్గొన్నారు.

కొండపి: మండలంలోని చోడవరం, నెన్నూరుపాడు గ్రామాల్లో శనివారం నిర్వహించిన జగనన్న సురక్షలో భాగంగా 600మందికి అవసరమైన 11 రకాల ధ్రువీకరణపత్రాలు అందించినట్లు ఎంపీడీఓ ఎంవీ రమణమూర్తి తెలిపారు. నెన్నూరుపాడులో 248 దరఖాస్తులు రాగా 229 సర్టిఫికెట్లు అందించటంతో పాటు 18 ఆధార్‌కార్డులకు వారి మొబైల్ నంబర్లను లింక్ చేసినట్లు తెలిపారు. చోడవరంలో 429 అర్జీలు రాగా 371 సర్టిఫికెట్‌లు అందించి 27 ఆధార్‌కార్డులకు వారి మొబైల్ నంబర్‌ను అనుసంధానం చేసినట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు.


పాత శింగరబొట్లపాలెంలో పత్రం అందజేస్తున్న అశోక్‌బాబు



వల్లూరులో మాట్లాడుతున్న ఇన్‌చార్జి వరికూటి

పృథులగిరి ఘాట్‌రోడ్ నిర్మాణం హర్షణీయం


ఘాట్ నిర్మాణానికి సర్వే చేస్తున్న పంచాయతీరాజ్ డీఈ శ్రీధర్‌రెడ్డి

మర్రిపూడి: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన పృథులగిరి లక్ష్మీ నృసింహస్వామి కొండకు ఘాట్‌రోడ్ నిర్మించడానికి ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం హర్షనీయమని పంచాయతీరాజ్ డివిజినల్ ఇంజినీర్ సి.శ్రీధర్‌రెడ్డి అన్నారు. పృధులగిరి కొండకు శనివారం వచ్చిన ఆయన లక్ష్మీనృసింహ్మస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఘాట్‌రోడ్ నిర్మాణానికి అంచనాలు తయారు చేసేందుకు సర్వే పనులు చేయడానికి వచ్చామన్నారు. లక్ష్మీనృసింహస్వామి కొండపై ఉన్న సత్రాల వద్ద నుంచి కొండ కింద వరకు సుమారు 2.6 కిలోమీటర్లు దూరం తారురోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వం సర్వే నిమిత్తం పంపినట్లు తెలిపారు. ఈ నిర్మాణానికై మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి కృషి అభినందనీమన్నారు. ఎంపీపీ వాకా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఘాట్‌రోడ్ నిర్మాణానికి రూ. 5 కోట్లు అంచనాతో వినతిపత్రం ఇచ్చిన వెంటనే స్పందించి అనుమతులు మంజూరు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా రుణపడి ఉంటారన్నారు. అలాగే మర్రిపూడి మండల ప్రజలు తాగు, సాగునీటి అవసరాలకై రూ. 28 కోట్లతో గుండ్లసముద్రం, మర్రిపూడి చెరువులకు సాగర్ జలాలు అందించాలని కోరిన వెంటనే సంబంధిత అధికారులకు అంచనాలు తయారు చేయాలని ఆదేశించడం అభినందనీయమన్నారు. అనంతరం కొండపై నుండి కొండ కింద వరకు పంచాయతీరాజ్ అధికారులు కొలిచి సర్వే చేశారు. పంచాయతీరాజ్ ఏఈ రాజు, దేవాలయ పాలకమండలి చైర్మన్ కుప్పం కొల్లారావు, బీఎల్ఎస్ శాస్త్రి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి, తూగుట్ల నర్సారెడ్డి, పల్లకి బసిరెడ్డి, ఇనుకొల్లు వెంకటేశ్వరరెడ్డి, వాకా అంజిరెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, మారెడ్డి సుబ్బారెడ్డి, కొండ్రు ఇజ్రాయిల్‌లు పాల్గొన్నారు.

ఘనంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న చైర్మన్ గఫార్, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ జన్మదిన వేడుకలు శనివారం కనిగిరిలో నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో పార్టీ శ్రేణుల మధ్య కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ గఫార్‌కు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏపీఎంసీ సభ్యుడు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు టి.సుజాత, పాతిరెడ్డి రాజా, సయ్యద్ రిజ్వాన ఖాలక్, దాసరి మురళీ, పసుపులేటి అరుణోదర్ పాల్గొన్నారు. సచివాలయాల్లో చైర్మన్ గఫార్ జన్మదిన కేక్ కట్ చేశారు.

డెంగీ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

కనిగిరి రూరల్: డెంగీ నివారణ అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. డెంగీ మాసోత్సవాల్లో భాగంగా శనివారం మలేరియా సబ్ యూనిట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్మన్ గఫార్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే డెంగీ, సీజనల్ వ్యాధుల నివారణ సాధ్యమవుతుందన్నారు. దోమల వ్యాప్తి నివారణకు అధికారులు చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. డాక్టర్ ప్రియార్షనంద, సూపర్ వైజర్ బాలుడు, కిరణ్, డాక్టర్ రసూల్, నాగూర్‌వలి, నాగూర్‌బీ, భారతి, హెల్త్ సెక్రటరీలు, సచివాలయ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ఇంటింటికీ వైద్య సేవలు ఉపయోగించుకోవాలి

ఉలవపాడు: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కరేడు వైద్యాధికారి శ్రీనివాసరావు అన్నారు. ఉలవపాడులోని రెండవ సచివాలయ పరిధిలో వైఎస్సార్ ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంను శనివారం నిర్వహించారు. గర్భిణులను పరీక్షించి వారికి ఆరోగ్య సూత్రాలు తెలియచేశారు. రక్తహీనత ఉన్న వారికి ఐరన్, ఫోలిక్ యాసిడ్ మందులు అందచేశారు. ఎంపీటీసీ షైజున్నీసా, వైద్యసిబ్బంది స్వాతి, గోవిందమ్మ, అల్తాఫ్ పాల్గొన్నారు.

934 పొగాకు బేళ్లు కొనుగోలు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం జరిగిన వేలంలో 934 పొగాకు బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. కమ్మవారిపాలెం, కట్టుబడిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 975 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 934 కొనుగోలు చేసి 40 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.245, కనిష్ట ధర రూ.160, సరాసరి రూ.229.02 ధర పలికింది. వేలంలో 34 మంది పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

టంగుటూరు: ఉచిత ప్రజా వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య అన్నారు. స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక చెల్లెమ్మతోటలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని శనివారం వెంకయ్య ప్రారంభించారు. మాదాసి వెంకయ్య, ప్రముఖ వైద్యులతో 80 మందికి చర్మ, కంటి, ఈసీజీ, బీపీ, సుగర్, మొదలగు రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరకూటి అశోక్‌బాబు పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ సలహాదారులు, ఆదాయపన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

కనిగిరి రూరల్: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పాతూరుకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఎం వెంకటరమణ (33) మాచవరం నుంచి పోలవరం వెళ్తుండగా మార్గమధ్యంలో మలుపు వద్ద బైక్ స్కిడ్ అయి కిందపడ్డాడు. తలకు కన్పించని బలమైన గాయాలు కావడంతో 108 వాహనంలో కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దాసరి పేర్కొన్నారు.